## కాజీపేటలో గోల్కొండ ఎక్స్‌ప్రెస్ నిలిపివేత

కాజీపేట, డిసెంబర్ 2 : కాజీపేట రైల్వే స్టేషన్‌లో శనివారం సికింద్రాబాద్-గుంటూరు మధ్య నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వే అధికారులు రెండు గంటలు నిలిపివేశారు. కాజీపేట-విజయవాడ సెక్షన్‌లోని వరంగల్, చింతలపల్లి, ఎల్గూరు రైల్వేస్టేషన్ల మధ్య మూడోలైన్ ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనులు జరుగుతున్నాయి. దీంతో మ ధ్యాహ్నం 3గంటలకు కాజీపేటకు చేరుకున్న గొల్కొండ ఎక్స్‌ప్రెస్‌ను రెండు గంటలకు పైగా నిలిపివేశారు. సాయంత్రం 5గంటల తర్వాత లైన్ క్లియర్ చేయడంతో రైల్వే అధికారులు రైలును కాజీపేట నుంచి పంపించారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మెడనొప్పి వేధిస్తుందా..

★మెడనొప్పి తీవ్రంగా ఉండి, మెడ ఎటు కదిలించిన వంగినా మెడనొప్పి తీవ్రంగా వేధిస్తుంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315042

CHANGE OF NAME

★I, **KASETTY SUJATHA** (Old Name), R/o. H.No. 11-23-2271/2, Srinivasa Colony, Deshaipet Road, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., hereby I Declare that, I have Changed My Name to **KASETTI SUJATHA** (New Name).
NTW-00

CHANGE OF NAME

★I, **KASHETTY SANJEEV** (Old Name), R/o. H.No. 11-23-2271/2, Srinivasa Colony, Deshaipet Road, Warangal Mandal, Warangal Dist.- 506002, T.S., hereby I Declare that, I have Changed My Name to **KASETTI SANJEEV** (New Name).
NTW-00

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

BUSINESS OFFER

★1 లక్ష నుండి 2 లక్షల వరకు పెట్టుబడి పెట్టగల రిటైర్డ్ ఎంప్లాయిస్/ ఫైనాన్సర్స్ సంప్రదించండి. వీక్లీ 14 వేలు ఆదాయం/ శ్రీ విజయలక్ష్మి వెజ్, నాన్-వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రోడక్ట్, జనగాం. సెల్: 8143909459.
NTW-00

వ్యవసాయ భూమి అమ్మబడును

★రెండు ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. Near: వంగపల్లి క్రాస్ రోడ్, గ్రామం: లక్ష్మీపూర్, పరకాల-హుజురాబాద్ హైవే, మం. కమలాపూర్, జిల్లా: హనుమకొండ. సెల్: 8121374317.
NTW-00

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353

★అక్షయ హోంకేర్‌లో పని చేయుటకు (స్త్రీ/పు) కావలెను. వంట, ఇంటిపని, బేబీకేర్, పేషెంట్ కేర్ 24 గం॥. ఉచిత వసతి, భోజనం. జీ॥ 15-20 వేలు. 9063088701, 8341149909.
NT-313123

★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం॥. హేమ హోంకేర్: 7330746999.
NT-320941

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


ఈతకల్లు తాగుతున్న కోతి

## ఆహా ఏమి రుచి..

మండలంలోని ముగ్దుంపురం శివారు నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కన ఉన్న ఈతవనంలో శనివారం ఓ కోతి సందడి చేసింది. కోతి ఈతచెట్టు ఎక్కి బింకిపై ఎంచక్కా కూర్చొని దర్జాగా కల్లు తాగింది. అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు. కొందరు యువకులు ఈ దృశ్యాలను తమ సెల్‌ఫోన్లలో బంధించారు.

- నర్సంపేట రూరల్, డిసెంబర్ 2


స్టాళ్లను పరిశీలిస్తున్న విద్యార్థులు

## ఘనంగా అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ దినోత్సవం

కాశీబుగ్గ, డిసెంబర్ 2: పైడిపల్లిలోని వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు వివిధ రకాల స్టాళ్లను ప్రదర్శించారు. అలాగే, వర్మీకంపోస్టు యూనిట్, వ్యవసాయ క్షేత్రాలు, వాతావరణ ప్రయోగశాలను పరిశీలించారు. నాలుగు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు సందర్శించారు. అనంతరం వారికి క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.బలరాం, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.ఉమారెడ్డి పాల్గొన్నారు.

## లింగంపల్లిలో యువకుడి ఆత్మహత్య


సాయికిరణ్ (ఫైల్)

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మోతె సాయికిరణ్ (20) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మోతె సాయికిరణ్ ఓ అమ్మాయితో ప్రేమ వివాహం చేసుకోవాలని భావించాడు. ఈ నేపథ్యంలో ప్రేమ ఫలించకపోవడంతో మనస్తాపంతో శనివారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై తెలిపారు.


చలువ పందిళ్ల కింద భక్తుల సందడి


జీడికల్‌లో వెలసిన దుకాణాల వద్ద భక్తులు

# ఘనంగా దివ్య విమాన రథోత్సవం

- **కొనసాగుతున్న జీడికల్ జాతర**
- **భారీగా తరలివచ్చిన భక్తులు**

లింగాలఘనపురం, డిసెంబర్ 2 : జనగామ జిలాలా లింగాలఘనపురం మండలంలోని జీడికల్ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం జాతర కొనసాగింది. ఈ ఉత్సవాల్లో కీలకమైన దివ్య విమాన రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో నిత్యాహవ నం, ద్వారాతోరణపూజ, ఆరగింపు తీర్థగోష్ఠి, సాయంత్రం నిత్యాహవనం చేపట్టారు. గర్భగుడి ఎదుట దివ్యవిమాన రథాన్ని తీసుకొచ్చి, అరటి, కొబ్బరి మట్టలు, మామిడి తోరణాలు, వివిధ పూలతో సుందరంగా అలంకరించారు. రంగురంగుల విద్యుద్దీపాల తోరణాలను ఏర్పాటు చేయడంతో దివ్యవిమాన రథానికి కొత్త శోభ కొట్టొచ్చినట్లు కనిపించింది. ఆలయంలో ఉన్న సీతాదేవి, శ్రీరామచంద్రస్వామి, లక్ష్మణ మూర్తి, ఆంజనేయస్వామి విగ్రహాలను పూజారు లు మేళాతాళాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ, చేతులపై మోసుకొస్తూ దివ్యవిమాన రథంపైకి చేర్చారు. రథం ఎదుట బలి హోమం నిర్వహిం చి, భక్తులు తాళ్లతో లాగు తుండగా, రథయాత్ర మాడ వీధిగుండా అంగడి బజారు వరకూ, తిరు గు ప్రయాణంలో అంగడి బజారునుంచి మాఢవీధుల గుండా ఆలయం గర్భగుడి ఎదుట వర కూ కొనసాగింది. రథంపై ఉన్న విగ్రహాలను మేళతాళాల మధ్య పూజారులు చేతులపై మోస్తూ, నృత్యం చేస్తూ యథాస్థానంలో విగ్రహాలను చే ర్చారు. అనంతరం ఆరగింపు తీర్థ గోష్ఠితో కార్యక్రమాలు ముగిసాయి. కార్యక్రమంలో పూజారులు భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యు లు, రాఘువాచార్యులు, మల్లేశ్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి మద్యం షాపు యజమాని వీరంగం

- **జనావాసాల మధ్య దుకాణం వద్దన్నందుకు..**
- **రహదారిపై బాటిళ్లు పగలగొట్టిన వైనం**

ములుగు, డిసెంబర్ 2 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం షాపు ముందు అర్ధరాత్రి సంబంధిత య జమాని నరేందర్‌రెడ్డి వీరంగం సృష్టించారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లా కేంద్రంలోని ఆటోనగర్‌లో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న పాత రైస్ మిల్లు వద్ద నూతన మద్యం షాపును ఏర్పాటు చేస్తున్నారు. కాలనీ వాసులు ఈ ప్రాం తంలో దుకాణం పెట్టొద్దని కొన్ని రోజులుగా చెబుతున్నా రు. కాగా, శుక్రవారం అర్ధరాత్రి షాపుకు చేరుకున్న మద్యా న్ని అన్‌లోడ్ చేస్తున్న క్రమంలో కాలనీవాసులు అడ్డు చెప్పారు. తమకు ఇబ్బందులు కలుగుతాయని మండిపడ్డారు. దీంతో షాపు యజమాని కాలనీవాసులను భయభ్రాంతులకు గురిచేసేందు కు డీసీఎంలో ఉన్న బీర్ల సీసాలను జా తీయ రహదారిపై పగులగొట్టి వీరంగం చేశాడు. శనివారం కాలనీవాసులు మా ట్లాడుతూ షాపు ఏర్పాటు చేయడంవ ల్ల మందు బాబులు తమ ఇండ్ల వైపు గా వచ్చి ఇబ్బంది పెడతారని చెప్పినందుకు షాపు యజమాని రౌడీలాగా ప్ర వర్తించాడన్నారు. షాపు ప్రారంభించిన తర్వాత సీసాలను తమ ఇం డ్ల మీద విసిరే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశామని, వారు పట్టించుకుంటే ఇ లా జరిగేది కాదన్నారు. ఈ విషయమై ఎక్సైజ్ సీఐని వివరణ కోరగా కాలనీవాసుల ఫిర్యాదు మేరకు షాపు అక్కడ ఏర్పాటు చేయొద్దని చెబితే యజమాని వినడం లేదన్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు, పోలీసులు స్పం దించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.